# శాంతి, న్యాయం, హక్కు

ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క అభిమాన విషయ ముంటుంది రాజకీయాలు ఒకరికి సాహిత్యము యింకొకరికి, సినిమాలు మరొకరికి, ఆవకాయ ఇంకొకరికి, యిల్లా ఎవరి అభిరుచులకు తగ్గ అభిమాన విషయము వారికుంటుంది వారి ఆ విషయాలను గురించి కదిలించి వదలిపెట్టామంటే చాలు, యింక ఆగకుండా గంటలతరబడి మనము వింటున్నదీ లేనిదీ గుర్తించకుండా, వారి అమూల్యాభిప్రాయాలని వెలువరుస్తా వుంటారు

సుబ్రమణ్యానికి అభిమాన విషయము విశ్వశాంతి! అతను విధిగా ప్రతిరోజూ పత్రిక చదువుతాడు ప్రపంచ శాంతికి సంబంధించిన విషయాలు మరింత శ్రద్ధతో చదువుతాడు ప్రపంచములో పెరిగిపోతున్న ఉద్రిక్త వాతావరణం చూసి వుద్రేకపడ్తాడు మానవుడు యుగయుగాలుగా నిర్మించుకున్న నాగరకత, అగ్రరాజ్యాల అహంకారానికి ఆహుతి అయిపోతోందే అని బరువుగా నిట్టూరుస్తాడు

సుబ్రమణ్యాన్ని ఎవరయినా యీ విషయము గురించి కదిలిస్తే చాలు కొరియాలో తొలుదొల్త వుత్తరకొరియన్ల దురాక్రమణ మొదలుకొని, మొన్న మొన్నటి గ్వాటిమాలాలో అమెరికను హాంగుదార్ల దురాగతమువరకు ఏ ఏ అగ్రరాజ్యము, విశ్వశాంతికి ద్రోహకరముగా ప్రవర్తించినదో గంటల తరబడి విసుగులేకుండా వివరిస్తాడు చివరకి "నెహ్రూ పండితుని విదేశాంగ విధానము, విజయలక్ష్మి పండిట్, కృష్ణమీనను— వచ్చి ఏ లోకాన్న వున్నాడో, మహానుభావుడు బి యన్ రావుల కార్య నిపుణత్వమువల్ల కాని లేకపోతే యీ పాటికి అమెరికా రష్యాలు కొట్లకుక్కల్లా పోట్లాడుకొని ప్రపంచ విలయము తెచ్చేవి కాదండీ" అంటూ వుంటాడు ఆంధ్రదేశములో కృష్ణమీనన్, బి యన్ రావుగార్ల ఫోటోలు ఒక్క సుబ్రమణ్యము యింట్లో గోడలకే తగిలించివుంటాయనడము అతిశయోక్తి కాదు.

అతనికి 'శాంతి' అభిమాన విషయము. భగవంతుని దయవలన అతనికో కూతురు పుడితే, ఆమెకు 'శాంతి' అని పేరు పెట్టాడు

ఆనాడు జిల్లా శాంతిమహాసభలలో సామాన్య శాంతికాముకుడుగా పాల్గొని రాష్ట్ర శాంతిమహాసభ నాయకులు చెప్పనది శ్రద్ధగా విని యింటికి బయలుదేరాడు "యీ శాంతి వుద్యమము ప్రపంచములో మారుమూలలా, వాడవాడలా ప్రాకి బలము సంపాదించుకుంటే, అమెరికా వారు హైడ్రోజను బాంబులతో రష్యా వారు నైట్రోజను బాంబులతో బెదిరించినా, ప్రపంచ శాంతికి భయముండదు యీ ఉద్యమము బలపడుతోంది యుద్ధప్రమాదము తప్పుతోందన్న భయముతో అప్పుడే కొన్ని 'వర్గాలు' యీ మహోద్యమము ఏదో దేశపు కనుసన్నలమీద నడుస్తున్నదన్న అభాండము వేస్తున్నాయి కానీ మహాప్రవాహాన్ని అడ్డుకోవడానికి ఓ పూచికపుల్లకి తరమా! " యీ విధముగా అతని వూహాలు సాగుతున్నాయి

## కంచి వాసుదేవరావు

ఇంట్లో అడుగుపెట్టగానే జానికమ్మ ప్లీడరుగారి దగరనుంచీ వచ్చిన వుత్తరము యిచ్చింది ఏదో కోరుఫీజు కట్టాలని, దావా వాయిదా విషయము ఏదో వ్రాసి అన్ని ఖర్చుల నిమిత్తము నూటఏభయి రూపాయిలు పంపించవలసిందని వ్రాశాడు

"ఏం వ్రాశారు ప్లీడరుగారు" జానికమ్మ అడిగింది

"ఏముంది! వెంటనే నూటఏభయి రూపాయిలు పంపాలిట "

"ఎల్లా! ఇక అప్పు పుట్టేటు లేదు ఇపుడు అంత డబ్బు ఎక్కడినుంచి తేవడము ' అన్నాడు సుబ్రమణ్యము

"ఎంతెంత ఖర్చు పెట్టేస్తున్నారండీ! యీ కోర్టులకి "అంది జానికమ్మ

"ఏం చేస్తాము! ఒకసారి రంగంలో దిగినతర్వాత సగములో వదిలేస్తామా! కేసదాకా మానాలి యిప్పుడూరుకుంటే యింతవరకు పెట్టిన ఖర్చు గంగపాలేగా "

"ఒక్కమాట అడుగుతాను కోపము రాదుకదా!" అంటూ ఆమె మెళ్లో గొలుసు వంక చూస్తూ అడిగాడు

"ఏమిటీ!" అంది ఆమె భయముగా

"చూడు! అవుసరమువస్తే దేన్నయినా వదులుకోవాలి! మళ్ళీ రోజులు బాగున్నప్పుడు, అన్నీ సవ్యముగా వుంటాయి అప్పుడు తిరిగి అన్నీ వస్తాయి "

"అంటే" అంది ఆమె బెరకుగా

"ఏం లేదు! అసలు అడగకూడదనుకో! కాని తప్పని సరయినప్పుడు ఏం చేస్తాను? తప్పదు "

"అర్థమవలా! నీ గొలుసు! "

"అంతేనా! సరిపోతుందా!, ప్రాణాలు అక్కర్లా! మీ కోర్టు ఖర్చులకి యీ నా గొలుసే కావల్సివచ్చిందా" అంది ఆమె కసముగా!

"అంత నిష్ఠురముగా మాట్లాడితే ఎల్లా!"

"అవును! యింతకంటే ఏం చేస్తారని అనుకుంటా లెండి "

"అదీ కాదే "

"అది కాదు, యిది కాదు అంటే కుదరదు ఇది మా అన్నయ్య నా పుట్టినరోజుకి చేయించిన గొలుసు ప్రాణము పోయినా యీ గొలుసు యివ్వను" అంది ఆమె ఖండితముగా

"అదీ! ఆడవాళ్లతో వచ్చిన చిక్కు! మగవాడి అవుసరము "

"నా కవసరము "

ఆమె పెంకితనానికి అతనికి కోపము వచ్చింది "అంతేనంటావా!" అన్నాడు

"ముమ్మాటికీ అంతే!"

"బాగా ఆలోచించుకునే అంటున్నావా "

"ఆలోచించుకో! నీకా గొలుసే కావాలో నేనే కావాలో " అంటూ చివాలున బయటికి వెళ్ళిపోయాడు

* * *

తండ్రిపోయి నెలరోజులు కాకముందే సుబ్రమణ్యము, అతని అన్న ఆస్తి పంచు

పిస్తున్నారు. వారిరువురి తోటల మధ్యవున్న నాలుగు గజాల ఖాళీస్థలము ఎవరికి చెందాలన్న విషయము వారిరువురూ తేల్చుకోలేకపోయారు. వారిరువురికీ కావల్సినవారు తీర్చలేకపోయారు. తగాదా తీర్చవలసినదని కోర్టుల నాశ్రయించారు. క్రిందికోర్టులు యిచ్చిన తీర్పుల్లో అన్యాయము జరిగినదని సుబ్రమణ్యము భావించి హైకోర్టు కపీలు చేశాడు. క్రింది కోర్టులలో తను వోడిపోవడానికి కారణము తను పెట్టుకున్న ప్లీడర్ల లోపమని విశ్వసించి అతను పేరుపడ్డ హైకోర్టు ప్లీడరుని నియమించాడు. వాయిదాలమీద వాయిదాలు పడుతున్నాయి. యిప్పటికి నాలుగయిదు వేలు అప్పుచేశాడు.

"వెధవ నాలుగు గజాల స్థలము కోసము ఎందుకయ్యా! యీ పట్టింపులు? ఆ మాత్రము అనుభవించడానికి నీ అన్నయ్య తగడటయ్యా! అని ఎవరయినా ప్రశ్నిస్తే సుబ్రమణ్యము వాళ్ళని పరమ మూర్ఖుల క్రింద జమకడతాడు. "న్యాయముకోసము ధర్మముకోసము నేను కృషిచేస్తున్నాను. అది న్యాయముగా నాకు రావల్సిన భాగము. నా హక్కు కాదని తన హక్కు అంటాడేమిటి! కావాలంటే 'తమ్ముడూ పిల్లలుగలవాడినిరా! ' ఆ భాగము నా కివ్వరా అని ప్రాథేయపడడమను యిష్టముంటే యిస్తాను లేకపోతే, లేదంటాను! అంతే కానీ నా స్వీయ హక్కుకి భంగము కలిగిస్తే సహిస్తాననుకున్నావా" అంటాడు.

నిజానికి న్యాయానికి ధర్మనిర్వహణకి స్వీయహక్కు సంరక్షణకి సుబ్రమణ్యము వంశము ప్రఖ్యాతి వహించినది. అతని తండ్రీ పెత్తండ్రీ స్వీయహక్కు సంరక్షణకి కోర్టుల కెక్కి ఎంత డబ్బు ఖర్చు పెట్టినదీ పౌరులు' యిప్పటికీ విడ్డూరముగా చెప్పుకుంటారు.

మామిడిచెట్టు మొదలు పెత్తండ్రి తోటలో వుంది. కొమ్మలు యితని తండ్రి తోటలో వాలాయి. ఆ పళ్ళు అనుభవించే హక్కు ఎవరిదీ అన్న విషయము తేల్చుకోడానికి వారిరువురు కోర్టుల కెక్కారు. చివరికి సుబ్రమణ్యము పెత్తండ్రి విసుగెత్తి ఆ చెట్టుని నరికించివేయించాడు.


అటువంటి వంశములో పుట్టాడు సుబ్రమణ్యము! ఆ తండ్రి కొడుకు! రాజీ బేరాలకి దిగి తండ్రికి అగౌరవము తెస్తాడా!

స్వీయహక్కు సంరక్షణకోసము అవసరమయితే సుప్రీంకోర్టుకి కూడా వెళ్తాడు!

నాలుగు గజాల స్థలమే కదా అంటే అసలచ్చు నాలుగు గజాల స్థలమయినా నాలుగువేల గజాల స్థలమయినా ప్రశ్న అది కాదు! తన హక్కు గుర్తించడములేదు తన హక్కు గుర్తించ

## మేతకోసం

ఫొటో : వేకేటి శివరాం, మద్రాసు



# ★ శాంతి, న్యాయం, హక్కు ★

బతికేవరకు తనుకృషి చేయవలసిందే! ఎన్ని కష్టాలనయినా ఎదుర్కోవలసిందే!

ఒకసారి స్వీయహక్కు సంరక్షణకి, సుబ్రమణ్యము వాళ్ళన్న ...నడిరోడ్డున కలియబడ్డారు. ఆ ఖాళీస్థలములో సుబ్రమణ్యము అన్న.. ఏదో పాదు పెట్టాడుట 'నా స్థలములో పాదు పెట్టడానికి నువ్వెవడివిరా' అంటూ.. సుబ్రమణ్యము . ఆ మొక్కని పీకి. ఆ బోది చదును చేసి వచ్చాడు. 'పెట్టిన మొక్కని పీకేస్తావుట్రా' అని.. వాళ్లన్న లేచాడు. మాట మాట అనుకున్నారు తిట్టుకున్నారు . తిట్టుకుని ఉద్రేకము తెచ్చుకున్నారు పంచెలు పైకెగ కట్టారు చొక్కా చేతులు పైకి మడిచారు తొడలు చరుచుకున్నారు

ఆ సమయానికి యిరుగుపొరుగువారొచ్చి యిద్దర్నీ విడదీసి శాంతపరచకపోతే, సుందోపసుందుల యుద్ధము మళ్ళీ చూసి వుండేవారే ఆ వీధివాళ్లు..

వాళ్లన్న చేసిన అక్రమచర్య, దౌర్జన్యము గూర్చి కోర్టులో . దావా పడవేశాడు సుబ్రమణ్యము

'ఏదో మొక్క పాతినంత మాత్రాన్న.. ఏం వచ్చింది? యీమాత్రానికి యింత రభస చెయ్యాలా?' అని పొరబాటున ఎవరో అడిగారు. "నా హద్దులోకివచ్చి దౌర్జన్యము చేస్తే వూరుకుంటానా మన యిండియా శాంతి కాంక్షించే దేశమే! ... అయినప్పటికీ ఏ విదేశీయుడయినా దురాక్రమణ జరిపితే దురాక్రమణ అరికట్టకుండా వుంటుందా! . దౌర్జన్యాన్ని . యిక గత్యంతరము లేకపోతే. దౌర్జన్యముతోనే అంత మొందించాలి..." అంటాడు సుబ్రమణ్యము

*   *   *

అప్పు ఎక్కడ దొరుకుతుంది.. యిచ్చేవాళ్లందరి దగ్గరా అప్పుడే అప్పుచేశాడు అయినా అడిగాడు ప్రాణస్నేహితులు అనుకున్నవాళ్లని తన అవుసరంగురించి విచారించాడు 'ఒక్క సలహా చెపుతాము విను! ఎందుకయ్యా నాలుగు గజాలస్థలానికి నాలుగు వేలు ఖర్చుచేస్తావు. పోనీ హైకోర్టులో గెలిచావే అనుకో . యీ అప్పు ఎల్లాతీరుస్తావు? . నీ రాబడియెంత? నీ జీతమెంత? . కుద్రముగా రాజీపడు . ఎందుకు ఒక తల్లి కడుపున పుట్టిన మీకీ మనస్పర్థలు" అని సుబ్రమణ్యము స్నేహితులు హితబోధ చేశారు

"అధర్మంతో రాజీ అంటా వేమిటయ్యా ...నాలుగు వేలు ఖర్చుపెట్టినా, నాలుగు లక్షలు ఖర్చుపెట్టవలసివచ్చినా, ధర్మానికి ఖర్చుపెట్టున్నా. ఆత్మగౌరవము నిలుపుకోవడానికి ఖర్చు పెట్టున్నా.. ఇందులో బికారినయినా విచారించను

"అరే! బాబా. ధర్మము నీ పక్షాన్న లేదని. క్రిందికోర్టులవారు తీర్పు ఇచ్చారు కదయ్యా!"

"జడ్జీలు, ప్లీడర్ల వాదపటిమనుబట్టి తీర్పు యిస్తారు కాని.. న్యాయాన్యాయ విచారణ చేతనయి కాదుగా"

"జడ్జీల తీర్పుమీద నమ్మకము లేనివాడివి.. ఆ కోర్టులవెంట తిరగడము దేనికి?"

"తప్పదు .అంతకంటె గత్యంతరము లేక! యునైటెడు నేషన్సు కొన్ని విషయాలలో.. ధర్మనిర్వహణ చేయడము లేదని,ఒక అగ్రరాజ్యం పలుకుబడికి లోబడి పనిచేస్తోందని తెలుసు. అయినా దాన్నే మనము ఆశ్రయించడము లేదా" అంటాడు సుబ్రమణ్యము

కొందరు వున్నారు. వాళ్లు పూర్తిగా అజ్ఞానులు కారు. జ్ఞానులు కారు. వాళ్ళు మిడిమిడి జ్ఞానాన్ని. తమ పనులు సమర్థించుకోవడానికి ఉపయోగిస్తారు.. . ఏదో మహత్తర ఆదర్శాన్ని నెలకొల్పడానికి తమ జీవితాన్ని ధారపోస్తున్నామని అంటారు వక్రించిన తమ బుద్ధిని గుర్తించలేరు.. ఎవరయినా చెపుతే, వారు తమని అర్థము చేసుకోలేని మూర్ఖులనుకుంటారు... ఇటువంటివాళ్ళని భగవంతుడు కూడ రక్షించలేడు.

విశ్వశాంతి నభిమానించే తను . తన యింట్లోనే శాంతి నెలకొల్పడానికి అశక్తుడని, సామరస్యము ద్వార తన అన్నతోనే తగాదాలు పరిష్కారము చేసికోలేని వాడినని గుర్తించివుంటే దేశాలు తమ తగాయిదాలు సంప్రదించుకోవాలని వాదించే హక్కు తనకు లేదని గుర్తించేవాడు

ఇప్పుడు అప్పు ఎల్లా పుడుతుంది? బయట దొరకలేదు జానకమ్మ గొలుసు యివ్వనని కఠిస్తోంది. ఏమిటో యీ ఆడవాళ్ళకి నగలమీద యింత వ్యామోహము.. రాజ్యాలని త్యాగముచేసినవారున్నారు. సత్యవాక్య పరిపాలనకు అష్టకష్టాలపాలయినవారున్నారు . మొన్న స్వతంత్రోద్యమములో .. సర్వస్వమూ ధారపోసినవారున్నారు కాని తన భార్య తనకోసము తన పరువుప్రతిష్ఠలకోసము .. ఒక్క గొలుసు వదలుకోలేకపోయింది. . ఛీ! ఛీ!...అసలు వాళ్ల వంశమే అంత! . త్యాగబుద్ధి అన్నది ఏ కోశాన్న లేదు. ఆ సమయములో అతనికి జానకమ్మమీద చెప్పలేనంత అసహ్యము పుట్టింది. జానకమ్మను తన మెడకి అంటగట్టిన తండ్రి మీద కూడ విసుక్కున్నాడు

ఆశాభంగముతో చిరాకుపడి వచ్చిన సుబ్రమణ్యానికి యింట్లో అడుగుపెట్టగానే, చిరత్రించిన దృశ్యము ఒకటి కనపడింది. అతని ఏడేళ్ల కుర్రవెధవ తన పార్కరు పెన్నుతో బరబరా గీకేస్తున్నాడు.

నలభయి రూపాయిల పెన్నుని వాడు తగలేస్తుంటే వంట్లో రక్తము సలసలా

## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది దీనికి పత్యం లేదు ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం 587, కలకత్తా (A P.W)

కాగింది ఇల్లాంటి అఘాయిత్యపు పనులు చేయకుండా గట్టిగా బుద్ధిచెప్పాలి "వెధవా! ఆ పెన్నుతో వ్రాస్తావా?" అంటూ వీపుమీద నాలుగు చరిచాడు వాడు యిల్లు దద్దరిల్లేట్టు ఏడ్పు మొదలెట్టాడు "వస్తూనే యీ రభసేమిటండీ!" అంటూ జానికమ్మ వాడ్ని ఎత్తుకుంది

"అల్లాగే కనిపిస్తుంది! ఎప్పుడూ. ఆ వంటింట్లో పడి చావకపోతే కుర్రవెధవ ఏం తగలేస్తున్నాడో అన్న బుద్ధి నీకు లేదు చూడు నలభయి రూపాయిల పెన్ను తగలేస్తున్నాడు"

"వంటింట్లో నాకోసము నేను తగలబడ్డము లేదు అయినా వాడి కందేట్టు ఎందుకు పెట్టాలి?"

"ఏదో మర్చిపోయి పెడ్తే వాడ్ని వ్రాయమన్నారు!"

"ఏదో కుర్రతనానికి తెలియక వ్రాసాడు. మంచి మాటలాడితే యిస్తాడుగా!"

"ఆ యిస్తాడు వాడు నీ కొడుకు కాడూ!. యిప్పుడిచ్చినా రేపు మళ్లా తీస్తాడు వెధవా! యీమాటు ఆ పెన్ను తీసిచూడు పేగులు ఏరేస్తా!" అన్నాడు సుబ్రమణ్యము కొడుకుమీద కళ్లెర్రచేసి

"రా బాబు! పాపిష్ఠి పెన్ను యింకెప్పుడూ ముట్టుకోకు మీ నాన్న పెట్టేవి యివే" అని ఆవిడ వంటింట్లోకి వెళ్ళిపోయింది

సుబ్రమణ్యమునకు కోపము బాగా వచ్చింది కాని నిగ్రహించుకున్నాడు వాడ్ని కొట్టానన్న మాటేకాని వాడు పెన్ను తగలేస్తున్నాడన్న జ్ఞానము దానికిలేకపోయింది తను రెండు దెబ్బలు వేస్తే అంత బాధపడింది తెల్లవారిలేస్తే అది ఎన్నిసార్లు వాడిని కొడ్తోంది అకారణముగా! ఛీ! ఛీ! వెధవమనుష్యులు వెధవ ప్రపంచము! యీ యింట్లో ప్రశాంతముగా జీవించడానికి నోచుకోలేదు!" అనుకున్నాడు సుబ్రమణ్యము

* * *

"కూర యింత మాడిందేం" అన్నాడు సుబ్రమణ్యము భోజనానికి కూర్చుని

"పొయ్యిలో మంట ఎక్కువయింది!" అంది ముభావముగా

"బజారులో వాడితో ఘర్షణపడి లేతగా నవనవలాడే వంకాయిలు ఏరిఏరి తెస్తే. కూర యిల్లా తగలేశావు"

జానికమ్మ వస్తున్న ఆవేశాన్ని బలవంతాన అణగద్రొక్కుకుంది

అది సుబ్రమణ్యము గమనించలేదు. అది అతని కెప్పుడూ అలవాటులేదు. రెచ్చిపోయినవాళ్ళతో తనూ సమానముగా రెచ్చిపోయి నానారభస చేస్తాడు కాని తాను తగ్గి అప్పటికా ఉద్రిక్తత తగ్గించుకోడు

"ఎప్పుడూ యింతే! మనసు పడి వంకాయి తేవటము ఎప్పుడూ వుప్పు ఎక్కువ వేయటమో, మాడగొట్టటమో!" అన్నాడు సుబ్రమణ్యము ఎదుటి మనిషి మనస్సు గ్రహించకుండా!

"నా చేతనయినట్లు నేను వండాను కావాలంటే నచ్చినట్టు వండే వంటమనిషిని పెట్టుకోండి! మీరు పెట్టే ఖర్చులో వంటమనిషి ఖర్చు ఎన్నోవంతు?" యీమాటలు చాలా వ్యంగ్యముగా జానికమ్మ అంది

ఆ వ్యంగ్యము అతనికిబాగా తగిలింది కాని ఓర్చుకున్నాడు "వంటమనిషి వుంటే నువ్వు దేనికి? నిప్పులు పోయడానికా!" అన్నాడు

"అయితే తరిమివేయండి" అంది ఆమె కోపముగా!

"మాటకి మాట నేర్చావు!? అన్నాడు పళ్లు కొరుకుతూ! "వంకాయకూర పాడు చేశావంటే యింత రభస యిన్నిమాటలు నేర్పిన మీ అమ్మ వంకాయికూర చేయడము నేర్పలా? అమ్మా అన్నా గారము చేసి, పెంకితనము నేర్పారు" అన్నాడు సుబ్రమణ్యము దూకుడుగా!

ఎవరికయినా తనని తిట్టిన దానికన్న. తనవాళ్ళని తన వూరిని అంటే ఎక్కడలేని కోపము వస్తుంది అది అత్యంత సహజము. అందులో ఆమె హృదయము ప్రొద్దున్న నుంచీ గాయపడివుంది అందుకని యీ ఎత్తిపొడుపు ఆమె సహించలేకపోయింది

"మా అమ్మ నేర్పనివి చాలా వున్నాయి మా అమ్మ, అన్నతమ్ములమధ్య ఘర్షణ మీ అమ్మగారిలా నేర్పలేదు" అంది

ఈ నిశిత వ్యంగ్యము అతనికి దుర్భరమయింది సూటిగా హృదయానికి గుచ్చుకుంది! "మా అమ్మని అంటానికి నువ్వెవతెవే! ఆవిడ అంతర మెంత? నీ అంతర మెంత? కారుకూతలు కూస్తావ్!" అంటూ అంటచేత్తోనే లెంపమీద రెండు పెట్టి కంచానొక తన్నుతన్ని చెయ్యయినా సరిగ్గా కడుక్కోకుండా, చొక్కా అయినా సరిగ్గా తొడుక్కోకుండా. ఒక్క అంగలో వీధిని పడ్డాడు శాంతి కాముకుడు సుబ్రమణ్యము ★

మీకు
శక్తివున్నంత
వరకు మీరు
జాతీయ ప్రణాళిక ఋణానికి
చందా వేసినారా!

లేనిచో వెంటనే వేయండి.

జ్ఞాపక ముంచుకోండి

ఈ ఋణము
1954 సెప్టెంబరు 16 వ తేదితో ముగుస్తుంది.

జాతీయ ప్రణాళిక ఋణానికి
విరివిగా చందా లివ్వండి
ఇండియా భవిష్యత్తుకై పెట్టుబడి పెట్టండి.

AC583